క్లుప్తంగా

మెడికల్ షాప్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

పెద్దఅడిశర్లపల్లి : మండల మెడికల్ షాప్ అసోసియేషన్ కమిటీని మంగళవారం మండల ఫార్మాసిస్ట్, డ్రగిస్టుల సమక్షంలో ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా పానుగంటి విశ్వనాథం, మండల అధ్యక్షుడిగా అమరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా అంజయ్య, కోశాధికారిగా పృథ్వీరాజ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరమాత్మ, గోవర్ధన్, శ్రీనివాస్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ ఆర్టీసీ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా వాహన తనిఖీలు నిర్వహించగా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న నాలుగు ఆటోలపై కేసు నమోదు చేసినట్లు డిపో అసిస్టెంట్ మేనేజర్ డి.భారతిభాయ్, ఎస్ఐ ఎంపి కుమార్‌లు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఆర్సీ ఎన్వీ నారాయణ, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ షాపులకు అదనంగా బియ్యం పంపించాలి

కొండమల్లేపల్లి : రేషన్ షాప్‌లకు ఈనెలకు సంబంధించి పీడీఎస్ బియ్యం తక్కువ తూకంతో బియ్యం బస్తాలు వచ్చాయని స్థానిక రేషన్ డీలర్లు వాపోతున్నారు. పరిశీలించి అదనంగా బియ్యం పంపించాలని మండలానికి చెందిన రేషన్ డీలర్లు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వాస్తవానికి ఒక్కో బస్తా 50కేజీల 500 గ్రాములు ఉండాల్సింది ఉండగా 42 కేజీలు లేదా 43 కేజీలు తూకంతో వచ్చినట్లు స్థానిక రేషన్ డీలర్లు పేర్కొంటున్నారు. దీని వల్ల ఒక్కో రేషన్ షాప్‌కు నాలుగు నుంచి 5క్వింటాళ్ల బియ్యం తరుగు రావడంతో లబ్ధిదారులకు బియ్యం సరిపోవడం లేదని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తక్కువ బియ్యం వచ్చిన రేషన్ షాప్‌లకు అదనంగా బియ్యం పంపించాలని రేషన్ డీలర్లు అధికారులను కోరారు.

విద్యుదాఘాతంతో మేకలు మృతి

డిండి : మండల పరిధిలోని దేవత్‌పల్లితండాకు చెందిన రమావత్ పాండ్యాకు సంబంధించిన రెండు మేకలు విద్యుదాఘాతంతో మంగళవారం మృతిచెందాయి. ఇంటి దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం తీగలు గాలికి తెగి ఈ మేకలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతిచెందాయి. వాటి విలువ సుమారు రూ.25వేలు ఉంటాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఘనంగా యూనియన్ డే

దేవరకొండ : దేవరకొండ ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో నల్లగొండ ఓబీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్‌వీటి తోటి సిబ్బందితో కలిసి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. యూనియన్ వ్యవస్థాపకుడు వై.తారక్‌నాథ్ 19వ వర్ధంతిని పురస్కరించుకొని యూనియన్ డే వేడుకలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ గోపాల్, శ్రీను, రమేశ్, శ్రీధర్, వెంకన్న, శ్రీనయ్య, కళమ్మ, చక్రపాణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎన్ఎస్‌యూఐ నాయకులు నేనావత్ కుమార్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను అధిక ఫీజుల పేరుతో ఇబ్బందులుకు గురిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రమేష్, మురళి, జవహర్, రాజు, అబ్దుల్లా, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని, వెంటనే నియంత్రించాలని కోరుతూ మంగళవారం మండల రిసోర్స్ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి ఎం. బాలాజీనాయక్‌కు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో జీడయ్య యాదవ్, పరంగి సురేశ్, పెద్దారపు రమేశ్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల కోసం దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పాఠశాల హెచ్‌ఎం కట్టెబోయిన సైదయ్య అన్నారు. మంగళవారం చిల్లాపురం గ్రామానికి చెందిన పూర్వవిద్యార్థి, పోలీస్ కానిస్టేబుల్ వడ్డెమాల నాగరాజు విద్యార్థులకు టై, బెల్టులను అందజేశార

చదువుతోనే సరైన గౌరవం

త్రిపురారం : సమాజంలో చదువుతోనే సరైన గుర్తింపు వస్తుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవం సందర్భంగా కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అలాగే మండలంలోని చెన్నాయిపాలెం జెడ్పీహెచ్ఎస్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జెడ్పీటీసీ భారతీ నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, హెచ్‌ఎం లావూరి వెంకన్న, సర్పంచ్‌లు అడివయ్య, నామ రాజు, సైదయ్య, బీమయ్య, గోపీ, సత్యనారాయణ, మాలోతు దశరథ నాయక్, దర్గ, మల్లేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నందికొండ మున్సిపాలిటీలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల్లో మామిడి ఆకులతో తోరణాలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రాగి జావను అందజేశారు.

డిండి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుడు జాతీయ జెండాను ఎగుర వేశారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తహసీల్దార్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, పంచాయితీ కార్యదర్శి సతీష్‌చంద్ర,ప్రిన్సిపాల్ కర్ణాకర్,ఎస్ఎంసీ చైర్మన్ జబీన్ ఖలీంతదితరులు పాల్గొన్నారు.

కేఎన్ఎంలో డిగ్రీ కళాశాలలో..

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపల్ భిక్షమయ్య గౌడ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏక్యూసీ కో ఆర్డినేటర్ రామిరెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ టి.వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్‌కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి, ప్రాన్సిస్, శ్రీను తదితరులున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ తరగతి గదులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణకాంత్‌నాయక్, ఎస్ఎంసీ చైర్మన్ నాగమణిలు మంగళవారం ప్రారంభించారు.



మిర్యాలగూడ అర్బన్ : డిజిటల్ తరగతి గదిని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెహర్నిషా బేగం, గోపికృష్ణ, ముంతాజ్‌బేగం, లాలోజీ, శ్రీనివాస్, అనిత, జ్యోతి, శ్రీకాంత్, ప్రవీణ్, అశ్విని, లత, శారదాబాయి, జనార్దన్‌రెడ్డి, రేణుక, పేరయ్య, మంగమ్మ పాల్గొన్నారు.

హాలియా : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని అనుముల మండలంలో అన్ని పాఠశాలలు, కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పలువురు తల్లిదండ్రులను, విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతగూడెం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు అబ్బిరెడ్డి వేమారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, ఉపాధ్యాయులు గడ్డం శ్యాం ప్రసాద్, ఎండీ పాషా, పురం వెంకటయ్య, సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఈగల లింగయ్య, ఎస్‌కె రజియా, సర్వయ్య, సుజాత, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గుర్రంపోడు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలో విద్యాదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేశారు. ప్రగతి నివేదికను చదివి వినిపించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోటు బుక్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. తెలంగాణ తల్లి, ఇతర వేషధారణలతో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

చింతపల్లి : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆయా పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, వాణి, ఆంజనేయులు, యామిని తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు గుడిపల్లి, వద్దిపట్ల గ్రామాల్లో మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, మూనా, మల్లేష్, పాల్గొన్నారు.



నాగార్జునసాగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



తిరుమలగిరి(సాగర్)లో..

పెద్దవూర : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పెద్దవూర మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పెద్దవూర మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డిజిటల్ తరగతులను, రాగి జావ పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస్, నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ సాలయ్య, ఉపాధ్యాయులు శైలజ, రామ్మోహన్, శ్రీనివాస్, శంకర్, అన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

పెద్దవూర : మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను నల్లగొండలో నిర్వహించిన విద్యాదినోత్సవంలో పిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డిని కలెక్టర్ సన్మానించారు. పాఠశాలలో 74మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 74 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా ఇద్దరు విద్యార్థులు సైతం జేఈఈ అడ్వాన్సు ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.రామచంద్రరావులకు జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, నల్లగొండ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు కంచర్ల గోపాల్‌రెడ్డి, భగత్‌లు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందించారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, ఉపాధ్యాయులు సీహెచ్.శ్రీనివాస్, కొర్ర లోక్యనాయక్, వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనివాస్, చంద్రయ్య, ఎబినైజర్, సీతారాం, నీరజ, నాగలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.



చింతపల్లి : పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



కొండమల్లేపల్లి : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్



పెద్దవూర : ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

దేశంలోనే తెలంగాణ విద్యావిధానం గొప్పది

వేములపల్లి : దేశంలోనే తెలంగాణ విద్యావిధానంగా గొప్పగా ఉందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో నిర్వహించిన విద్యా దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో 'మన ఊరు – మన బడి' కార్యక్రమంలో భాగంగా మరమ్మతులు చేపట్టి అభివృద్ధి చేసిన శెట్టిపాలెం, రావులపెంట ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ పుట్టల సునీత, జెడ్పీటీసీ మంగమ్మ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎంఈవో బాలాజీనాయక్, ఎంపీడీవో అజ్మీరాదేవిక, సర్పంచ్‌లు మజ్జిగపు పద్మ, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపీటీసీ పల్లా వీరయ్య, ఉపసర్పంచ్ తరి సైదులు, నాయకులు గౌరు శ్రీనివాస్, కట్టా మల్లేష్‌గౌడ్, గోపాల్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

అడవిదేవులపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. అదే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాగి జావ, పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతనం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మన ఊరు – మన బడి పథకంలో భాగంగా రూ.17.21లక్షల వ్యయంతో చేపట్టిన మండల పరిషత్ పాఠశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధం సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మంగమ్మ, చిన రామయ్య, ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, కొత్త మర్రెడ్డి, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, తహసీల్దార్ దేశ్యానాయక్, బాబ్జాని, సూర్యానాయక్, శ్రీనునాయక్, అశోక్ పాల్గొన్నారు.



వేములపల్లి : శెట్టిపాలెంలో విద్యార్థులకు రాగి జావ అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

విద్యార్థులకు సన్మానం

మిర్యాలగూడ : జేఈఈ, నీట్ తదితర ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే భాస్కర్ రావు తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అభినందించారు. ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో దామరచర్ల మండలం రాళ్లవాగుతండాకు చెందిన తనూజ్ ఆలిండియా ఎస్టీ కేటగిరిలో మొదటి ర్యాంకు, మిర్యాలగూడ మండలం లావూడితండాకు చెందిన తుషార్‌చౌహాన్ ఎస్టీ కేటగిరలో 46వ ర్యాంకు, దామరచర్ల మండలం వాచ్యాతండాకు చెందిన కృషిప్రియా నీట్‌లో ఆలిండియా 327వ ర్యాంకు సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు వీరకోటిరెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, బాలునాయక్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, బాబయ్య, వెంకట్‌రెడ్డి, తిరుపతినాయక్, హేమానాయక్, పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరు – మన బడి' కార్యక్రమంలో భాగంగా రూ.7.90లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ×మన ఊరు మన బడి¤ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఆధునిక హంగులతో సమూల మార్పులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగి జావను అందజేశారు. అంతకుముందు మండల పరిధిలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యాదినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్‌అలీ, ఎంపీడీఓ శర్మ, ఎంఈవో మాతృనాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంపీటీసీ గౌతమిరాంసింగ్, ముధావత్ జయప్రకాశ్, కృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలల రూపు రేఖలు మార్చిన కేసీఆర్

నిడమనూరు: పాఠశాలల రూపు రేఖలు మార్చిన నాయకుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిడమనూరు జెడ్పీ ఉనత్న పాఠశాలలో విద్యా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ హన్మంతరావు, సత్యపాల్, వెంకటరమణ, సైదులు, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఎంఈఓ బాలునాయక్, హెచ్‌ఎం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

హాలియా : అనుముల మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, పీఏసీఎస్ జిల్లా డైరెక్టర్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ముత్యాలు, కౌన్సిలర్లు ఉన్నారు.



హాలియా : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

దేవరకొండ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటును అధికారులు ఉపసంహరించుకోవాలని ప్రజాసంఘాల నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కళాశాల స్థలంలో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలను వ్యాపార సంస్థలుగా మార్చడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్,ఎర్ర ఆంజనేయులు, కంబాలపల్లి వెంకటయ్య, చొల్లేటి భాస్కరాచారి, రాచమళ్ల నాగయ్య, పున్న శైలజ, గుర్రం విజయలక్ష్మీ, తదితరులున్నారు. అలాగే ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణ మార్కెట్‌ను ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపిచంద్, కొత్త అఖిల్, రాకేష్, ఈశ్వర్, ప్రభు, సాయినాథ్‌రెడ్డి, హేమసుందర్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాన చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

త్రిపురారం : అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రూప్ల తండాలో సీడీపీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామస్తులు కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డిని గిరిజనులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాజి జయరాం నాయక్, జిల్లా నాయకులు ధనావత్ ధన్‌సింగ్ నాయక్, భరత్ రెడ్డి మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు అనంత రెడ్డి, యూత్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, కలకొండ వెంకటేశ్వర్లు, లక్ష్మా, మంగ్తా, దేవ్ సింగ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి మండలంలో పురాతన విగ్రహాలను పరిశీలిస్తున్న పురావస్తు శాఖ పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

దరఖాస్తు చేసుకోవాలి


గుర్రంపోడు : కొత్త పాసుపుస్తకాలు, ఆన్‌లైన్‌లో 16 జూన్ 2023 వరకు వచ్చిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ విస్తరణాధికారి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్

త్రిపురారం : బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తుందని సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీను అన్నారు. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం త్రిపురారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు పంటలు సాగు చేసుకోవడానికి ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు గోగుల వెంకన్న, కార్యదర్శి కొప్పు వెంకన్న, కుంచం బిక్షం, సైదులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి వినతి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ మేరకు రైతులకు ఇచ్చిన వడ్డీతో సహా పంట రుణాలను మాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగదీష్, రమావత్ శ్రీను, కుర్ర రఘు, రమేష్, నాగు పాల్గొన్నారు.



త్రిపురారం : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం



నాగార్జున సాగర్ : ప్రిన్సిపాల్ రజనీకాంత్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యేలు



పెద్దవూర : సక్రునాయక్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యేలు

నాగార్జునసాగర్ : ఉత్తమ గురుకుల ప్రిన్సిపాల్‌గా మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ ఎంపికయ్యాడు. మంగళవారం నల్లగొండలో నిర్వహించిన విద్యా దినోత్సవంలో ఆ అవార్డును ఆ ప్రిన్సిపాల్‌కు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, భగత్, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అందజేశారు.

ఉత్తమ హెచ్‌ఎంగా సక్రునాయక్

పెద్దవూర : మండలంలోని పోతునూరు ప్రభుత ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సక్రునాయక్‌కు ఉత్తమ హెచ్‌ఎం అవార్డుకు ఎంపికయ్యాడు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'మన ఊరి–మన బడి' పనుల పురోగతి, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం, పాఠశాల అభివృద్ధికి పాటుపడినందుకు గాను విద్యాదినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అవార్డును కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, నల్లగొండ, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌లు అవార్డును అందించిన ఘనంగా సన్మానించారు. ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

9న బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : జూలై 9న హైదరాబాద్‌లో నిర్వహించే రాజకీయ ప్లీనరిని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. మంగళవారం స్థానికంగా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల రాజకీయ 'దశ–దిశ' చర్చిచనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీల సీట్ల కోసం బీసీ డిక్లరేషన్ పేరుతో మరోసారి మోసం చేసేందుకు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, రాంబాబు యాదవ్, వంశీ, అంజి, రమేష్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న అధ్యాపకులు

పెద్దవూర : మండల కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పూలమాల, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. కళాశాలకు చెందిన రమావత్ శివాజీనాయక్ ఆలిండియా ఎస్టీ కెటగిరీలో 196వ ర్యాంకు, బానోతు పవన్‌నాయక్ 757 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడారు. ఈవిద్యార్థులందరూ రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబాలకు చెందిన వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సీ.హెచ్. రామచంద్రరావు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.